# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరానికి హాజరైన రోగులు, పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు (ఇన్‌సెట్లో)

ధారూరు, డిసెంబర్ 10: పేదలకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మిథాని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ చైర్మన్ కె.మధుబాల అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో మిథాని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ కాంచన్‌బాగ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిశ్రథామ నిగమ్ లిమిటెడ్ (మిథాని) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, రక్షణశాఖ, కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పేదలకు వైద్య, ఆరోగ్య సేవలు అందించామన్నారు. ఈ సెంటర్ ద్వారా రక్త పరీక్షలు, ఈసీజీ, డయోబెటిస్, రక్తపోటు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో మొత్తం 310 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాంనర్సింహారెడ్డి, వీరరాజు, ప్రియాంకారెడ్డి, కృష్ణమోహన్, సరితారెడ్డి, కవిత, మహేశ్, గ్రామ సర్పంచ్ నర్సింహా రెడ్డి, సత్యసాయి సేవాసమితి కెరెల్లి కన్వీనర్ రామకృష్ణారెడ్డి, తాండూర్ కన్వీనర్ వీరేశం గౌడ్, వికారాబాద్ కన్వీనర్ సత్యనారాయణ గౌడ్, సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కేరెళ్లి అధ్యక్షుడు రఘునందన్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కోశాధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

వికారాబాద్, డిసెంబర్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకాలను ఆదివారం వికారాబాద్‌లో స్థానిక శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని, మరో నాలుగు పథకాలను 90 రోజుల్లో అమలు చేస్తామన్నారు. ప్రజలు మమ్మల్ని నమ్మి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మేం వారి నమ్మకాని వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. ఆరోగ్య శ్రీ పథకం గతంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కొచ్చిందని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల సాయం అందించబోతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ద్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవో విజయ కుమారి, జిల్లా వైద్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రమేశ్, ఎంపీపీ చంద్రకళ, బంట్వారం జడ్పీటీసీ ంతోష వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి, అధికారులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్

# ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఆర్టీసీ బస్సులో మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టిక్కెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కొండాపూర్, డిసెంబర్ 10 : మెరుగైన వైద్య సేవల కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పేద,మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ–చేయూత, మహాలక్ష్మి సేవలను ఆయన అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వ దవాఖానల్లో అన్ని సదుపాయాలు కల్పించారన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసు కోవడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ చేపట్టిన మహాలక్ష్మీ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్, డిప్యూటీ డీఎంహెచ్ఎం సృజన, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, వెంకటేశ్ గౌడ్, శ్రీనివాసరావు, జగదీశ్వర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు, హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సందడిగా కార్తిక వనసమారాధన

మియాపూర్, డిసెంబర్ 10 : కార్తిక మాసాన్ని పురస్కరించుకుని నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో తృతీయ కార్తిక వన సమారాధన నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు శంకర్, నర్సింహారావు, సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ సమారాధనలో హైదర్‌నగర్, ప్రగతినగర్, ఆదిత్యనగర్, సమతానగర్, తులసీనగర్, శ్రీనివాస్‌నగర్, మియాపూర్, చందానగర్ తదితర ప్రాంతాల నుంచి వెయ్యికిపైగా బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి. ప్రముఖ చలన చిత్ర నటులు కృష్ణమూర్తి, కేదారీ శంకర్, సారిపల్లి సతీశ్, సుజాత, లక్ష్మీ కల్యాణి, సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తిక వన సమారాధనలు కుటుంబాల మధ్య సమషి తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో బ్రాహ్మణులు ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, ఘంటసాల గాన కచేరి ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో బీఎస్ఎస్ఎస్ చైర్మన్ చకిలం సుధాకర్, వెస్ట్‌జోన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవ, రమేశ్, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కరుణాకర్, భువనేశ్వరి, విజయ, వెంకటరమణి, కల్యాణి, రాఘవశర్మ, భవాని, మియాపూర్ సంఘం ప్రతినిధులు పీఆర్‌కే మూర్తి, సోమయాజులు, కమల, మన్విత, శివ పాల్గొన్నారు.





వన సమారాధనలో పాల్గొన్న సినీనటులు కృష్ణమూర్తి, కేదారి శంకర్, సారిపల్లి సతీశ్, సుజాత, లక్ష్మీకల్యాణి, సునీత, శంకరశర్మ, మూర్తి తదితరులు, హాజరైన బ్రాహ్మణ కుటుంబాలు

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



కొండాపూర్, డిసెంబర్ 10 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కళాకారుల నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యగురువు జ్యోతి తన శిష్య బృందంతో కలిసి లోహిత, వర్షిణి, ధృతి, లక్షిత, అమూల్య, ఆక్షేయ కూచిపూడి నృత్యరూపకంలో నర్తించి అలరించారు.

### కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు

దౌల్తాబాద్, డిసెంబర్ 10: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరగా కోలు కోవాలని దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్‌ముదిరాజ్ ఆదివారం సుల్తాన్‌పూర్ గ్రామ ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం..బలగం



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, డిసెంబర్ 10: నియోజకవర్గం ప్రజలే తన బలం...బలగమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరులో అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన మనోహర్‌రెడ్డిని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సన్మానించారు. అనంతరం పోలీస్ స్టేషన్ చౌరాస్తా నుంచి తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్లపై విజ యోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా తాండూరు అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు తమపై చూపిన అభిమానాన్ని జీవితాంతం మరవలేమన్నారు. మరణించే వరకు తాండూరు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తామని హామి ఇచ్చారు. తాండూరు అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. తన గెలుపునకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ‘హామీలన్నీ నెరవేరుస్తాం’




విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

పరిగి టౌన్, డిసెంబర్ 10: పరిగి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ టి. రాంమోహన్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీని ఆదివారం పరిగిలో ఘనంగా నిర్వ హించారు. ప్రధాన వీధులగుండా ర్యాలీ సాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై డీజే పాటలకు నృత్యాలు చేశారు. వారినుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందు పర్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే రెండు హామీలు అమలులోకి వచ్చాయన్నారు. ఎవ్వరూ అధైర్యపడవద్దని అండగా తానున్నానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ రితిక్‌రెడ్డి, పార్టీ నాయకులు హన్మంతు ముది రాజ్, లాల్‌కృష్ణప్రసాద్, పాలాది శ్రీను, ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, అయూబ్, గోపాల్, శివకుమార్, పరుశు రాంరెడ్డి పాల్గొన్నారు.

### మహలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పూడూరు,డిసెంబర్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఎమ్మెల్యే టి. రాంమోహన్‌రెడ్డి మండలంలోని మన్నెగూడ బస్టాండ్‌లో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీవో తరుణ్, పరిగి డిపో అధికా రులు కరుణశ్రీ, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, రఘునాథ్‌రెడ్డి, కండ్లపల్లి శ్రీనివాస్, అజీంపటేల్, సుభాన్ రెడ్డి, బాలమణి, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలేశ్వరగుప్తా

యాలాల, డిసెంబర్ 10: మండల కేంద్రంలో ఆదివారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ బాలేశ్వర గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.